TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 288 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ గురువారం.14.05.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## వెట్ ల్యాండ్ పరిరక్షణను వేగవంతం చేయాలి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలోని వెట్‌ల్యాండ్స్ (చెరువులు, నీటి వనరులు) పరిరక్షణ, వాటి అధికారిక నోటిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ లోని సచివాలయంలో అంబేద్కర్ సచివాలయంలో ఆమె అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర వెట్‌ల్యాండ్ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వెట్‌ల్యాండ్స్ పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. వెట్‌ల్యాండ్స్ (పరిరక్షణ మరియు నిర్వహణ) రూల్స్ --- 2017 నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలనీ, వెట్‌ల్యాండ్స్ సరిహద్దుల గుర్తింపు, డిజిటల్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు.రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన 12,249 వెట్‌ల్యాండ్స్‌పై గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియ పూర్తయిందని అధికారులు సమావేశంలో వెల్లడించారు. ఇప్పటివరకు సుమారు 4,023 వెట్‌ల్యాండ్స్‌కు సరిహద్దుల నిర్ధారణ పూర్తైందని తెలిపారు.

మిగిలిన ప్రాంతాల్లో కూడా ఇరిగేషన్, రెవెన్యూ శాఖలు సంయుక్త సర్వేలను వేగంగా పూర్తి చేసి "బ్రీఫ్ డాక్యుమెంట్స్" సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. జిల్లా వెట్‌ల్యాండ్ అథారిటీల నుంచి ఖచ్చితమైన నివేదికలు వచ్చేలా శాఖల మధ్య సమన్వయం అవసరమని పేర్కొన్నారు. ఖమ్మం, జగిత్యాల, నిజామాబాద్ జిల్లాలకు చెందిన ప్రధాన వెట్‌ల్యాండ్స్ సహా 28 ప్రాంతాలకు సంబంధించిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ప్రతిపాదనలు సిద్ధమైనట్లు సమావేశంలో వెల్లడించారు. ఇవి త్వరలో గెజిట్ నోటిఫికేషన్, ప్రజాభిప్రాయ సేకరణ దశలకు వెళ్లనున్నట్టు తెలిపారు. మంజీరా వన్యప్రాణి అభయారణ్యాన్ని అంతర్జాతీయ ప్రాధాన్యత కలిగిన రామ్‌సార్ సైట్‌గా గుర్తింపు పొందేందుకు పంపిన ప్రతిపాదనపై కూడా సమావేశంలో చర్చించారు. ప్రస్తుతం ఈ ప్రతిపాదన ఇరిగేషన్ శాఖ వద్ద తుది అభిప్రాయాల కోసం ఉందనీ, అనంతరం కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖకు పంపనున్నట్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, అటవీ దళాల అధిపతి డాక్టర్ సువర్ణ, వైల్డ్ లైఫ్ చీఫ్ వినరు కుమార్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పోలీసులకు బండి భగీరథ్ లేఖ



హైదరాబాద్:అమృత్ తెలంగాణ: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్, తనపై నమోదైన పోక్సో కేసుకు సంబంధించి బుధవారం పోలీసుల విచారణకు హాజరుకాలేదు. వ్యక్తిగత కారణాల వల్ల తాను హాజరుకాలేకపోతున్నానని, విచారణకు అందుబాటులోకి వచ్చేందుకు రెండు రోజుల గడువు కావాలని పోలీసులకు లేఖ రాశాడు. ఈ మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులకు మెయిల్ పంపించాడు. మే 8న మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడన్న ఆరోపణలతో భగీరథ్‌పై పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. ఈ కేసులో భాగంగా బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు విచారణకు హాజరుకావాలని పోలీసులు నిన్న నోటీసులు జారీ చేశారు. అయితే, తక్కువ సమయంలో నోటీసులు అందాయని, తనకు రెండు రోజుల సమయం కావాలని భగీరథ్ పోలీసులకు రాసిన లేఖలో పేర్కొన్నారు. దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తానని ఆయన స్పష్టం చేశారు. విచారణకు హాజరయ్యేందుకు మరో తేదీని సూచించాలని కోరారు.

## గంజాయి అమ్ముతూ పట్టుబడ్డ విద్యార్థిని




హైదరాబాద్: అమృత్ తెలంగాణ: ధనవంతులకు, విద్యార్థులకు ఓ యువతి డ్రగ్స్ సరఫరా చేస్తూ పోలీసులకు పట్టుబడ్డ ఘటన కర్ణాటకలో చోటుచేసుకుంది. మంగళూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శివమొగ్గ జిల్లా సాగర్‌కు చెందిన 21 ఏళ్ల సుహానా.. ఉడిపి జిల్లా కుందాపురలోని ఓ ప్రముఖ కళాశాలలో బీసీఏ ఫైనల్ ఇయర్ చదువుతోంది. చెన్నై నుంచి గంజాయిని తీసుకువచ్చి మంగళూరులోని కాలేజీ విద్యార్థులు, యువకులు, ధనవంతులకు అమ్ముతున్నట్టు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పనంబూరు, ముల్కి పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించారు. ఇందులో భాగంగా మంగళవారం ముల్కి రైల్వే స్టేషన్ రోడ్డులో కొంతమందికి గంజాయి అమ్ముతుండగా సుహానాను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆమె వద్ద నుంచి 1.40 కిలోల హైబ్రిడ్ (దాదాపుగా రూ. 35 లక్షల విలువైన) గంజాయితో పాటు ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ గంజాయికి మార్కెట్లో అధిక విలువ ఉంటుందని పోలీసులు తెలిపారు. నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (ఎన్డీపీఎస్) చట్టం కింద కవూరు పోలీస్ స్టేషన్‌లో, బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయంలో కస్టమ్స్ విభాగం కూడా ఆమెపై గతంలో కేసులు నమోదు చేశాయి. ప్రస్తుత ఘటనపై ముల్కి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## నర్సింగ్ వృత్తి కాదు మానవసేవ



హైదరాబాద్ అమృత్ తెలంగాణ: నర్సింగ్ అనేది ఒక వృత్తి కాదు మానవ సేవ అనీ, రోగులకు చికిత్సలో సహకరిస్తూనే వారికి ధైర్యం, భరోసా, ఆశను కల్పించేది నర్సులేనని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కొనియాడారు. మంగళవారం హైదరాబాద్‌లోని కోఠిలో గల ఉస్మానియా మెడికల్ కాలేజీ గ్రౌండ్‌లో ఆరోగ్యశాఖలో ఉద్యో గాలు పొందిన 1919 మంది నర్సింగ్ ఆఫీసర్లకు మంత్రి నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, మీర్జా రహ్మత్ బేగ్, ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత సత్య నారాయణ, డీఎంఈ నరేంద్ర కుమార్, టీవీవీపీ కమిషనర్ అజరు కుమార్, డీపీహెచ్ రవింద్ర నాయక్, హైదరాబాద్ కలెక్టర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని నర్సులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నర్సింగ్ రంగానికి మార్గదర్శకురాలైన ఫ్లోరెన్స్ నైటింగేల్‌ను స్ఫూర్తిగా తీసుకుని వైద్య సేవలందించాలని నర్సులకు సూచించారు. కుటుంబ సభ్యులు కూడా రోగుల దగ్గరకు రాని కరోనా సమయంలో నర్సులు అందించిన సేవలను ప్రజలెవ్వరూ మరిచిపోరన్నారు. అత్యంత ప్రాధాన్యతతో వైద్యారోగ్యశాఖలోని 13 వేల పోస్టులను భర్తీ చేశామని వివరించారు. రెండున్నరేండ్లలో తొమ్మిది వేల నర్సింగ్ పోస్టులను భర్తీ చేసిన ఘనత మన ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. మరో 5 వేల పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందనీ, అందులో సుమారు 2 వేల ఏఎన్ఎం పోస్టుల ఫలితాలు మరో ఒకటి, రెండు రోజుల్లో ప్రకటిస్తామని చెప్పారు. న్యాయపరమైన కారణాలతో ఆలస్యమైన 732 ఫార్మసిస్ట్ పోస్టుల భర్తీని కూడా త్వరలో పూర్తి చేస్తామని హామీనిచ్చారు. 16 ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేసి 960 బీఎస్సీ నర్సింగ్ సీట్లను అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. విద్యానంతరం విదేశాల్లో ఉద్యోగాలు పొందేందుకు అవసరమైన స్కిల్స్‌ను ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ విద్యార్థులకు నేర్పిస్తున్నామన్నారు. రాష్ట్రంలో దాదాపు లక్షా 80 వేల మంది రిజిస్టర్డ్ నర్సులు సేవలందిస్తున్నారనీ, వారి సంక్షే మం, వృత్తిపరమైన అభివృద్ధికోసం ప్రత్యేక నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని ప్రకటించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 3 మిడ్‌వైఫరీ ట్రైనింగ్ కళాశాలల్లో మొత్తం 90 సీట్లు మాత్రమే ఉన్నాయనీ, దశలవారీగా అన్ని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలకు మిడ్‌వైఫరీ ట్రైనింగ్ కోర్సును అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ప్రతి పౌరునికీ మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంలో నర్సుల కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.

## ఎన్‌టిఎను రద్దు చేయాలి: పినరయి విజయన్



హైదరాబాద్: అమృత్ తెలంగాణ:నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ)ను రద్దు చేసి, గతంలో మాదిరిగా పరీక్షల నిర్వహణ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలకు తిరిగి అప్పగించాలని కేరళ మాజీ ముఖ్యమంత్రి, సీపీఐ(ఎం)పొలిట్ బ్యూరో సభ్యులు పినరయి విజయన్ పేర్కొన్నారు. నీట్-యుజి పరీక్షను రద్దు చేసిన ఎన్ టి ఎను రద్దు చేయాలని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన డిమాండ్ చేశారు. నీట్-యుజి పరీక్ష చుట్టూ నెలకొన్న వివాదం, ప్రశ్నాపత్రాల లీకేజీలు అత్యంత తీవ్రమైనవి, ఖండించదగినవని అన్నారు. కేంద్రం పరీక్షల నిర్వహణ బాధ్యతను ఎన్ టి ఎకు అప్పగించిన తర్వాత ప్రశ్నాపత్రాలు లీక్ కావడం ఇదే మొదటిసారి కాదని అన్నారు. ఈ పరిస్థితి సంవత్సరాల తరబడి కఠోరశ్రమతో పరీక్షకు సిద్ధమయ్యే లక్షలాది మంది విద్యార్థుల నమ్మకాన్ని, విశ్వాసాన్ని దెబ్బతీస్తుందని అన్నారు. పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు సంవత్సరాల తరబడి కృషి, ఆర్థిక ఇబ్బందులతో పరీక్షల కోసం సిద్ధమవుతారని, కానీ ఇటువంటి అవకతవకలు వారికి సరైన అవకాశాలను దూరం చేస్తున్నాయని మండిపడ్డారు. పరీక్షలను విశ్వసనీయంగా నిర్వహించాల్సిన బాధ్యత గలవారు భద్రతను కల్పించడంలో విఫలమవడం దేశ విద్యావ్యవస్థకు పెద్ద అవమానమని అన్నారు.

## చైనాలో అడుగుపెట్టిన ట్రంప్



హైదరాబాద్:అమృత్ తెలంగాణ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనా గడ్డపై కాలుమోపారు. బుధవారం ఆయన బీజింగ్ చేరుకున్నారు. దాదాపు ఒక దశాబ్దం తర్వాత అమెరికా అధ్యక్షుడు చైనాలో పర్యటించడం ఇదే ప్రథమం. బీజింగ్ క్యాపిటల్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ట్రంప్‌కు చైనా ఉపాధ్యక్షుడు హాన్ జెంగ్ సైనిక గౌరవ వందనంతో ఘనస్వాగతం పలికారు. రెండు రోజుల పాటు సాగే ఈ పర్యటనలో ట్రంప్, చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్‌తో ఉన్నతస్థాయి సమావేశంలో పాల్గొంటారు.ప్రపంచవ్యాప్తంగా యుద్ధ వాతావరణం, వాణిజ్యపరమైన ఉద్రిక్తతలు, టెక్నాలజీ పోటీ నెలకొన్న తరుణంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఈ చర్చల్లో ప్రధానంగా వాణిజ్యం, ఇరాన్ యుద్ధం, తైవాన్‌కు అమెరికా ఆయుధాల విక్రయం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), చిప్స్ వంటి సాంకేతిక అంశాలపై దృష్టి సారించనున్నారు. ఇరు దేశాల మధ్య ప్రస్తుతం ఉన్న తాత్కాలిక వాణిజ్య ఒప్పందాన్ని (ట్రేడ్ ట్రూస్) స్థిరీకరించుకోవాలని రెండు దేశాలూ భావిస్తున్నాయి.అమెరికా వ్యాపారాలు, వ్యవసాయ ఉత్పత్తుల కోసం చైనా మార్కెట్లను మరింతగా అందుబాటులోకి తీసుకురావాలని ట్రంప్ కోరుతున్నారు. ఇరాన్‌కు చైనా అందిస్తున్న ఆర్థిక, వ్యూహాత్మక మద్దతును నిలిపివేయాలని ఆయన ఒత్తిడి తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ఈ పర్యటనలో ట్రంప్‌తో పాటు టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్, యాపిల్ సీఈఓ టిమ్ కుక్, ఎన్విడియా సీఈఓ జెన్సెన్ హువాంగ్ వంటి ప్రముఖ పారిశ్రామికవేత్తలతో కూడిన భారీ బృందం పాల్గొంటోంది.

# ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు జిల్లాలో కఠినంగా అమలు చేయాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసిన ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు-2026 లను జిల్లాలో అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. బుధవారం కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ నిర్వహించిన జాతీయ స్థాయి సెన్సిటైజేషన్ వెబినార్‌లో ఆయన కలెక్టరేట్ లోని ఎన్ఐసి విసి హాల్ నుండి హాజరయ్యారు. ఈ సందర్భంగా వెబినార్ అనంతరం అధికారులతో కలెక్టర్ సమీక్షిస్తూ, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ, నివేదికల సమర్పణ అత్యంత కీలకమని స్పష్టం చేశారు. (రాజీవ్ =బశ్రీవం, 2026) సుప్రీంకోర్టు మే 5, 2026న జారీ చేసిన తాజా ఉత్తర్వులను జిల్లాలో అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, పట్టణ స్థానిక సంస్థలు ఈ కొత్త నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని, ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లాలో వ్యర్థాల నిర్వహణ కోసం అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రతి ఇంటి వద్దే తడి, పొడి, శానిటరీ, ప్రమాదకర వ్యర్థాలను 100 శాతం వేరు చేసేలా చూడాలని, ప్రతిరోజూ ఇంటింటి నుండి వేరు చేసిన చెత్తను సేకరించే ప్రక్రియను పటిష్టం చేయాలని ఆదేశించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తను పడేయడం లేదా కాల్చడం వంటి చర్యలను పూర్తిగా నిషేధించాలని, బల్క్ వేస్ట్ జనరేటర్లను గుర్తించి నిబంధనల ప్రకారం వారి ప్రాంగణాల్లోనే వ్యర్థాల ప్రాసెసింగ్ జరిగేలా పర్యవేక్షించాలని సూచించారు. అలాగే, పాత చెత్త నిల్వలను శాస్త్రీయంగా తొలగించడానికి సమయంతో కూడిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని పేర్కొన్నారు. మండల, గ్రామ స్థాయిలో వ్యర్థాల నిర్వహణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయాలని, ప్రజల్లో ప్రవర్తనా మార్పు కోసం విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. క్షేత్రస్థాయి అధికారులు క్రమం తప్పకుండా ఫోటోలతో కూడిన అమలు నివేదికలను జిల్లా కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై ఎస్.డబ్ల్యూ.ఎం రూల్స్ 2026 ప్రకారం జరిమానాలు, చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ వెబినార్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డిఆర్డివో రవీందర్ రాథోడ్, డిఎల్పిఓ ఫణిందర్, మున్సిపల్, ఇతర సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేదిశగా విద్యార్థుల నమోదును పెంచేందుకు ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. ప్రజాపాలన -ప్రగతిప్రణాళిక విద్యావారోత్సవాల్లో బుధవారం స్థానిక రిమ్స్ ఆడిటోరియంలో ఆదిలాబాద్ నియోజకవర్గ పరిధిలోని సర్పంచులు, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లకు విద్యా సంబంధిత అంశాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని, పాఠశాలల అభివృద్ధిలో స్థానిక నాయకత్వం వహించినప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని వివరించారు. గత రెండేళ్ల కాలంలో సుమారు 40 కోట్ల రూపాయల నిధులతో జిల్లాలోని ట్రైబల్ వెల్ఫేర్, ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవీలు, ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులు పూర్తి చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ'ల ద్వారా తల్లి దండ్రులను విద్యా వ్యవస్థలో భాగస్వామ్యం చేశామని, వీటి పర్యవేక్షణలోనే యూనిఫాంల పంపిణీ, పాఠశాలల ఆధునీకరణ పనులు పారదర్శకంగా సాగుతున్నాయని వెల్లడించారు. 'ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట' కార్యక్రమంపై ప్రత్యేకంగా దృష్టి సారించి, ప్రజాప్రతినిధులు తమ పరిధిలోని అంగన్‌వాడీ పిల్లలను ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించాలని అన్నారు. ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత విద్య వరకు ఎక్కడా విద్యార్థులు మధ్యలో చదువు ఆపకుండా (డ్రాపౌట్స్) పర్యవేక్షించాలని సూచించారు. దివ్యాంగ పిల్లల కోసం భవిత కేంద్రాలను బలోపేతం చేశామని, వారికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా ఆధునిక బోధనను అందిస్తున్నామని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన, మెరుగైన వసతులు అందుబాటులో ఉన్నాయని బడిబాట ద్వారా ప్రతి పాఠశాలకు నిర్దేశించిన ఎన్‌రోల్‌మెంట్ లక్ష్యాన్ని చేరుకోవాలని, ఇందుకోసం గ్రామాల్లో, వార్డుల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజాప్రతినిధులను కోరారు. ఈ సదస్సులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జి జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, మునిసిపల్ వైస్ చైర్మన్ రోహిత్, డిఎల్పిఓ ఫణిందర్, కో-ఆర్డినేటర్ అజయ్, విద్యా, మునిసిపల్, పంచాయితీ, ఇతర శాఖల అధికారులు, సర్పంచ్ లు, వార్డు కౌన్సిలర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 42 సంవత్సరాల తర్వాత పరీక్ష రాసిన మాజీ మావోయిస్ట్ నేత దేవ్ జి.

## ఇంటర్ తర్వాత న్యాయవిద్య వైపు వెళ్ళే ఆలోచన





కోరుట్ల అమృత్ తెలంగాణ మే 13: సాధారణంగా పరీక్షా హాల్లో కనిపించేవారు యువ విద్యార్థులే. భవిష్యత్తు కోసం కలలు కనే కుర్రాళ్లు, ఉద్యోగాల కోసం పోటీ పడే యువత. కానీ జగిత్యాల జిల్లా కోరుట్లలో బుధవారం జరిగిన ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షా కేంద్రంలో కనిపించిన ఒక వ్యక్తి మాత్రం అందరి దృష్టిని ఆకర్షించాడు. ఒకప్పుడు అడవుల్లో తుపాకీతో తిరిగిన మాజీ మావోయిస్టు అగ్రనేత... నేడు పెన్నుతో పరీక్ష రాయడానికి పరీక్షా హాల్లోకి అడుగుపెట్టారు. జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన కామ్రేడ్ తిప్పిరి తిరుపతి అలియాస్ "దేవ్ జీ" సుమారు 42 ఏళ్ల తర్వాత మళ్లీ విద్యార్థిగా మారి పరీక్ష రాయడం విశేషంగా మారింది. 1982లో ఇంటర్మీడియట్ సెకండియర్ చదువుతున్న సమయంలో ఆయన తెలుగు పరీక్ష తప్పిపోయింది. ఆ ఒక్క పరీక్ష రాయకపోవడంతో ఇంటర్ విద్య అసంపూర్తిగానే మిగిలిపోయింది. అదే సమయంలో సమాజంలో ఉన్న అసమానతలు, పేదల సమస్యలు, అన్యాయాలు ఆయన మనసును కదిలించాయి. విద్యార్థి జీవితాన్నే వదిలి విప్లవ బాట పట్టారు. అడవులు ఆయనకు ఆశ్రయమయ్యాయి. తుపాకీ ఆయనకు ఆయుధమైంది. సిద్ధాంతం ఆయనకు జీవితం అయింది. దశాబ్దాల పాటు ప్రజా పోరాటాల్లో పాల్గొన్న తిరుపతి... "దేవ్ జీ"గా మావోయిస్టు ఉద్యమంలో కీలక నాయకుడిగా ఎదిగారు. అయితే కాలం మారింది. పరిస్థితులు మారాయి. పోరాటాల పద్ధతులు మారాయి. చివరకు దేవ్ జీ సాధారణ జీవనంలోకి వచ్చారు. కానీ జీవితంలో ఒక అసంపూర్తి మాత్రం ఎప్పటికీ ఆయనను వెంటాడింది. 1982లో రాయకపోయిన తెలుగు పరీక్ష.

ఆ అసంపూర్తిని పూర్తి చేయాలనే సంకల్పంతో ఆయన ఇంటర్ బోర్డును సంప్రదించారు. ప్రత్యేక అనుమతి పొందారు. బుధవారం జగిత్యాల జిల్లా కోరుట్లలో నిర్వహించిన ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షకు హాజరయ్యారు. దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత పరీక్షా హాల్లోకి అడుగుపెట్టిన దేవ్ జీని చూసి అక్కడి విద్యార్థులు, అధికారులు ఆశ్చర్యపోయారు. కొందరు ఆసక్తిగా గమనించారు. మరికొందరు ఆయనతో మాట్లాడేందుకు ప్రయత్నించారు.

ఈ సందర్భంగా దేవ్ జీ మాట్లాడుతూ, "ఇంటర్ పూర్తి చేసిన తర్వాత న్యాయ విద్య అభ్యసించాలని ఉంది. పేదలకు న్యాయ సహాయం అందించాలనేది నా కోరిక" అని తెలిపారు.

దేవ్ జీ కథను కేవలం ఒక మాజీ మావోయిస్టు పరీక్ష రాశాడనే సంఘటనగా చూడటం సరైంది కాదు. ఇది ఒక తరం చరిత్ర. ఒక భావజాల ప్రయాణం. ఒక మనిషి అంతర్మథనం. 1980ల కాలంలో గ్రామీణ తెలంగాణలో పేదరికం, భూస్వామ్య దౌర్జన్యాలు, సామాజిక అసమానతలు తీవ్రంగా ఉండేవి. అప్పుడు అనేక మంది యువకులు విద్యను, కుటుంబాలను వదిలి విప్లవ ఉద్యమాల వైపు ఆకర్షితులయ్యారు. వారికి తుపాకీ మార్గమే మార్పుకు సాధనంగా కనిపించింది. దేవ్ జీ కూడా అలాంటి తరానికి ప్రతినిధి. కానీ నేటి ఆయన నిర్ణయం ఒక గొప్ప సందేశాన్ని ఇస్తోంది. సమాజాన్ని మార్చాలంటే కేవలం తుపాకీ కాదు... విద్య కూడా ఒక శక్తి అని ఆయన జీవితం చెబుతోంది. నలభై రెండేళ్ల తర్వాత కూడా ఒక పరీక్ష పూర్తి చేయాలని పట్టుదలతో పరీక్షా హాల్లో కూర్చోవడం చిన్న విషయం కాదు. యువతలో చాలామంది చిన్నఅపజయాలతోనే చదువును వదిలేస్తున్న ఈ రోజుల్లో, దేవ్ జీ చూపించిన సంకల్పం ప్రత్యేకంగా నిలుస్తోంది. ఇక్కడ మరో ముఖ్యమైన విషయం కూడా ఉంది. తెలుగు పరీక్ష. అవును ఆయన జీవితంలో అసంపూర్తిగా మిగిలింది తెలుగు పరీక్షే. ఇది కేవలం ఒక సబ్జెక్టు కాదు. మన భాష మన సంస్కృతి... మన ఆత్మతో ముడిపడిన అంశం. ఒకప్పుడు విప్లవ నినాదాలు ఇచ్చిన వ్యక్తి... ఇప్పుడు తెలుగు ప్రశ్నాపత్రానికి సమాధానాలు రాయడం కాలం తీసుకొచ్చిన గొప్ప వ్యంగ్యంలా కనిపించినా, అదే సమయంలో అది ఒక లోతైన జీవన సత్యాన్ని కూడా గుర్తు చేస్తోంది. చివరికి మనిషిని నిలబెట్టేది జ్ఞానం, విద్య, భాష మాత్రమే. దేవ్ జీ కథ ఇప్పుడు కేవలం కోరుట్ల చర్చ కాదు. అది ఒక తరం ఆవే ఒక వ్యక్తి ఆత్మపరిశీల సమాజానికి ఒక నిశ్శబ్ద సందేశం.

# జనగణన ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జిల్లాలో కొనసాగుతున్న జనగణన ప్రక్రియను పకడ్బందీగా, ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని శాంతినగర్, బొక్కలగూడ ప్రాంతాల్లో ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించి, క్షేత్రస్థాయిలో జరుగుతున్న జనగణన సర్వేను పరిశీలించారు. క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు నమోదు చేస్తున్న సెన్సస్ నంబర్లు, వారు సిద్ధం చేసిన లేఅవుట్ మ్యాపులను కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు. సర్వే నమోదు ప్రక్రియ క్రమపద్ధతిలో సాగుతుండటంపై సంతృప్తి వ్యక్తం సిబ్బంది పనితీరును అభినందించారు. రేపటి నుండి హెచ్ఎల్ఓ (House Listing Operations) యాప్ ద్వారా డేటా నమోదు ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో, సాంకేతిక అంశాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలందరూ జనగణన-2027 లో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రతి ఇంటిని సందర్శించి వివరాలను ఖచ్చితత్వంతో నమోదు చేయాలని

ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీలో మాస్టర్ ట్రైనర్ శ్రీహరి బాబు, ఫీల్డ్ ట్రైనర్ సుజాత్ ఖాన్, మున్సిపల్ సిబ్బంది సాయి కృష్ణ, నవీన్ కుమార్, సంబంధిత సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.





రాయికల్ అమృత్ తెలంగాణ మే 13: మండలం శ్రీరామ్ నగర్ గ్రామంలో 10 లక్షల నిధులతో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా విద్యా వారోత్సవాలకు రాయికల్ మండల ఉప్పుమడుగు కస్తూరిబా గాంధీ గురుకుల విద్యాలయంలో 38లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో ఆత్మ ఛైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి, పాక్స్ చైర్మన్ రాజి రెడ్డి,సర్పంచ్ లు తళ్లపల్లి రాధిక శ్రీరామ్,కొత్తకొండ రోజా నవీన్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రావు,కోలశ్రీనివాస్,సురేందర్ నాయక్,ఎంపీడీవో చిరంజీవి, ఎంపీఓ సుష్మా,

డీ ఈ సత్యనారాయణ ఉప సర్పంచ్ అల్లెపు గంగాధర్,మాజీ సర్పంచ్ లు రాజమౌళి, ముత్తన్న,మాజీ ఉప సర్పంచ్ లు శ్రీనివాస్,తిరుపతి రావు,ఏ ఈ ప్రసాద్,గ్రామప్రజలు,ఉపాధ్యాయులు,విద్యార్థులు,మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

## శివ శంకర అవతారంలో హనుమంతుడు ఉంటాడు కాబట్టే హనుమాన్ ఆలయంలో శివ లింగం





హాజరైన ప్రజలు




హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ నెరడిగొండ మండలంలోని సుర్ధపూర్ గ్రామంలో హనుమాన్ ఆలయంలో జరిగిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. ప్రజలందరూ భక్తి మార్గంలో నడవాలని, హనుమంతుని బలం మనతో ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# మొగిలిపేట లో ఇందిరమ్మ గృహప్రవేశం.

## రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన సర్పంచ్: గోల్కొండ కళారమేష్.





మల్లాపూర్ అమృత్ తెలంగాణ మే 13: తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ 6 గ్యారంటీలలోభాగంగా ఒకటైనటువంటి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియలో భాగంగా మన మొగిలిపేట గ్రామంలోని బొడ్డు చిన్నయ్య గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని రిబ్బన్ కట్ చేసిన గ్రామ సర్పంచ్ గోల్కొండ కళా రమేష్ మరియు ఉప సర్పంచ్ దండవేణి రాజేందర్ తో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో అన్నదాత అరిగోస

పంటకొనుగోలు లో జాప్యం.

రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలి.

సారంగాపూర్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ ను పరిశీలించిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.





అమృత్ తెలంగాణ సారంగపూర్ న్యూస్ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు అరిగోసలు పడుతున్నారని, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి అన్నదాతలు బలవుతున్నారని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. నేడు సారంగాపూర్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ పరిశీలించారు. మార్కెట్ యార్డ్ లో ఎక్కడికక్కడ కుప్పలు గా పడి ఉన్న మొక్కజొన్న ను చూసి అధికారులను నిలదీశారు. కొనుగోలుకు సంబంధించి ప్రక్రియ ను అధికారులు వేగవంతం చేయాలని సూచించారు. రైతుల వద్ద డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మొక్కజొన్న పంట పూర్తి స్థాయిలో కొనుగోలు కాక రైతులు ఇబ్బంది పడుతున్నారు. మరో వైపు వరి ధాన్యం కోతకు వచ్చి కల్లాలకు వస్తుంది, అకాల వర్షాలు సంభవిస్తాయని ఒక వైపు రైతులు ఆందోళనకు గురవుతున్నారు.

వెంటనే ప్రభుత్వం రైతులకు గన్ని బ్యాగ్ లు, లారీ ట్రాన్స్ పోర్ట్ కు సంబంధించి ఏర్పాట్లను చేయాలని డిమాండ్ చేశారు. లేని ఎడల రైతు ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి ప్రజాప్రతినిధులు తోడ్పాటు అందించాలి : మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్





ధర్మపురి అమృత్ తెలంగాణ మే 13: విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రజాప్రతినిధులు,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యక్రమాల్లో విద్య వారోత్సవాలను పురస్కరించుకొని ధర్మపురి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్లు, కౌన్సిలర్లకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. గ్రామ స్థాయిలో ప్రజాప్రతినిధులు పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు, డ్రాప్అవుట్ల నివారణ, పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్ల వంటి సదుపాయాల కల్పనపై సర్పంచ్లు ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి కోరారు. గ్రామాల్లో విద్యాపై అవగాహన పెంచడం ద్వారా సమాజ అభివృద్ధికి బాటలు వేయవచ్చని అన్నారు.ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలు ఆదర్శంగా నిలవాలంటే ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు బాగుంటేనే రాష్ట్ర భవిష్యత్తు బలోపేతం అవుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ప్రధాని పర్యటన ముగిసిన మరుసటి రోజే బండి సంజయ్ కుమారుడి కేసుపై ప్రభుత్వం ప్రత్యేక అధికారిని నియమించిందని తెలిపారు. సిట్ అధికారులు కేసు దర్యాప్తు చేస్తున్నారని చెప్పారు. బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటేనని బీఆర్ఎస్ నాయకులు వ్యాఖ్యానించడం దౌర్భాగ్యకరమని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో కూడా బండి భగీరథపై మీడియాలో పలు కథనాలు వచ్చాయని, అప్పుడు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. చట్టానికి ఎవరు అతీతులు కాదని, పోలీసులు చట్టపరంగా తమ విధులు నిర్వర్తిస్తున్నారని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సాధించాలనే పట్టుదల ఉన్నవారిని ప్రోత్సహిస్తాం...

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద





మీడియాతో మాట్లాడుతున్న మంత్రి వివేక్ వెంకటస్వామి

అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ మే 13, 2026: ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదల ఉన్న వారిని ప్రోత్సహిస్తామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో టామ్ కామ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి రవికృష్ణ, మందమర్రి మండల తహసిల్దార్ సతీష్ కుమార్, టామ్ కామ్ సంస్థ మేనేజర్ అనిల్ కుమార్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ సరైన విద్య, నైపుణ్యత కలిగిన వారికి విదేశాలలో మంచి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విదేశాలలో ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయని, సరైన అర్హత కలిగిన వారికి ఆయా దేశాల భాష నేర్పించి ఉపాధి కల్పించడంలో టామ్ కామ్ సంస్థ మంచి పని చేస్తుందని తెలిపారు. జర్మనీ, జపాన్, ఇజ్రాయిల్ దేశాలతో పాటు గ్రీస్, యూరోప్ వంటి దేశాలలో అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయని, నైపుణ్యత, అనుభవం కలిగిన వారి కొరకు ఆయా దేశాలు సంప్రదిస్తున్నాయని తెలిపారు. అర్హత, నైపుణ్యత గల వారికి ఆయా దేశాలలో వారానికి 35 గంటల పని ఉంటుందని, దాదాపు 2 లక్షల రూపాయల వరకు వేతనం వస్తుందని తెలిపారు. ఈ క్రమంలో యువతకు ఉ పాధి కల్పించడంలో మందమర్రి ప్రాంతంలో శిక్షణ కేంద్రం ప్రారంభించడం సంతోషంగా ఉందని, జూన్ 10వ తేదీ నుండి ఉదయం 4 గంటలు, సాయంత్రం 4 గంటలు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నర్సింగ్, ప్లంబర్, ఎలక్ట్రీషియన్ వంటి అనేక రంగాలలో నైపుణ్యత గల అభ్యర్థుల కోసం అవకాశాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వంహౌహౌటామ్ కామ్ సంస్థకు 90హౌహౌకోట్ల రూపాయలు అందించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మందమర్రి నుండి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, తరువాత బ్యాచ్ కు ఆదర్శంగా మారాలని తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు వెళ్లాలని, చిత్తశుద్ధితో పనిచేసి డబ్బులు సంపాదించుకోవాలని, మనతో పాటు మరింత మందికి అభివృద్ధి చెందే అవకాశం కల్పించి చేయూత అందించాలని తెలిపారు. మనం కష్టపడి సంపాదించి ఖర్చు పెడితే గౌరవం ఉ ంటుందని, మన కుటుంబాన్ని సక్రమంగా చూసుకోవచ్చని తెలిపారు. పారిశ్రామిక శిక్షణా సంస్థ, సింగరేణి సంస్థల ద్వారా అనేక మంది శిక్షణ పొంది, అప్రెంటిస్ పూర్తి చేసి అనుభవం పొందుతున్నారని, ఏకాగ్రతతో విదేశీ భాషను నేర్చుకొని విదేశాలలో పనిచేసే అవకాశం సంపాదించుకోవాలని తెలిపారు. ఈ క్రమంలో విదేశాలలో ఉన్న అవసరాలకు అనుగుణంగా అర్హత, ఆసక్తి గల అభ్యర్థులకు శిక్షణ అందించడం జరుగుతుందని, యువత తమ వివరాలను నమోదు చేసుకొని శిక్షణ పొందాలని తెలిపారు. ఈ క్రమంలో విదేశాలలో పనిచేస్తున్న మన దేశ పౌరులతో మాట్లాడినప్పుడు తాను చేసే పనికి, వచ్చే జీతానికి సంతోషంగా ఉందని, తమ కుటుంబాన్ని సంతోషంగా చూసుకుంటున్నామని తెలిపినట్లు వివరించారు. ప్రతి ఒక్కరూ పని చేయాలని ఆలోచనతో ముందుకు వెళ్లాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విదేశాలలో ఉద్యోగ భద్రతతో కూడిన ఉపాధి కల్పించడం జరుగుతుందని, ఆయా దేశాలలో సాంఘిక భద్రత, కార్మిక చట్టాల ద్వారా కార్మికులకు సంతృప్తికరమైన ఉపాధి లభిస్తుందని తెలిపారు. వారానికి 35 గంటల పని ఉంటుందని, నిబంధనల ప్రకారం నైపుణ్యత, అనుభవం ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఆయా దేశాలకు సంబంధించి అర్హత గల అభ్యర్థులు ఆ దేశాల భాష నేర్చుకోవాలని, సాంకేతిక నైపుణ్యత అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు.హౌహౌశిక్షణ పొందేందుకు వేరే ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా స్థానిక యువతకు మందమర్రి మండలంలో అందుబాటులో శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హత, ఆసక్తి గల నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.

# జొన్నల కొనుగోలు కేంద్రాన్నిప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్




అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ సోనాల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మార్కుఫెడ్ వారి ఆధ్వర్యంలో పీఏసీఎస్ బోథ్ ద్వారా ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని బుధవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జొన్న రైతుకు ఎమ్మెల్యే సన్మానించారు. కొనుగోలు కేంద్రాలకు సంచులు అందించాలన్నారు.

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం సంచులు అందించకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి..




పీహెచ్ సి బిల్డింగ్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి




సర్పంచులతో కలిసి కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి,

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మే13 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రంలో నిర్మల్ శాసన సభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ మరియు హెల్త్ సబ్ సెంటర్ భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్, సర్పంచ్ ఇంద్రకరణ్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు బర్కుంట నరేందర్,, సర్పంచ్ ప్రవీణ్ పటేల్, నాయకులు అర్జున్ సింగ్,దత్తూరం, రాజేందర్, సుధాకర్, హరిలాల్,0

శ్రీకాంత్ రెడ్డి, అజీమ్, ఉమామహేశ్వర్, ఎంపీఓ తిరుపతి రెడ్డి, ఏవో రామచందర్, సాయికృష్ణ, చిన్ని, విజయ్ లు పాల్గొన్నారు..

# ధాన్యాన్ని త్వరితగతిన దిగుమతి చేయాలి : జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ మే 13, 2026: వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు త్వరితగతిన తరలించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. బుధవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఛాంబర్ లో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా రవాణా శాఖ అధికారి గోపి, కార్మిక శాఖ సహాయ కమిషనర్ క్రాంతి, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్, సెక్టార్ 1, 2, 3, 4 లకు సంబంధించిన ట్రాన్స్పోర్ట్ గుత్తేదారులతో వరి ధాన్యం కొనుగోలు, ధాన్యం తరలింపు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని, కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని, సంబంధిత రైస్ మిల్లర్లు, అధికారులు తరలించిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఒకరోజులో కనీసం 6 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, కనీసం 10 నుంచి 15 లారీల ధాన్యాన్ని ఒక రోజులో దిగుమతి చేసుకోవాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు, దిగుమతి ప్రక్రియ అనుసంధానంగా జరగాలని, రవాణా శాఖ ఆధ్వర్యంలో ధాన్యం తరలింపుకు అవసరమైన లారీలను సమకూర్చడం జరుగుతుందని, రైస్ మిల్లుల యజమానులు ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం కొనుగోలు చేసిన ధాన్యం తరలిస్తున్న లారీలను అటవీ చెక్ పోస్ట్ ల వద్ద ఆపకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, లారీల డ్రైవర్లు, సిబ్బందికి రైస్ మిల్లుల వద్ద త్రాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం ట్యాబ్ లో నమోదు ప్రక్రియ త్వరగా చేపట్టాలని, కొనుగోలు చేసే సమయంలో తడిసిన ధాన్యాన్ని కేటాయించబడిన రైస్ మిల్లులకు మాత్రమే పంపించాలని, రైస్ మిల్లర్ల యజమానులు ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులకు సహకరించాలని తెలిపారు. అనంతరం లక్షెట్టిపేట మండలం గుల్లకోట, మిట్టపల్లి లలో గల శివ సాయి, శ్రీరామచంద్ర, శ్రీరామ రైస్ మిల్లులను జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి బ్రహ్మారావు, లక్షెట్టిపేట మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ లతో కలిసి సందర్శించి రైస్ మిల్లు యజమానులకు పలు సూచనలు చేశారు. కేటాయించబడిన వరి ధాన్యం త్వరగా దిగుమతి చేసుకోవాలని, వరి ధాన్యం దిగుమతి విషయంలో ప్రభుత్వ నిబంధనలను పాటించాలని తెలిపారు. తదనంతరం కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని నిల్వ చేసేందుకు గాను గోదాముగా మార్చిన దండేపల్లి మండలం లింగాపూర్ లో గల రామ్ లక్ష్మణ్ డిఫాల్టర్ రైస్ మిల్ ను జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి తనిఖీ చేసి ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు చేయబడి కేటాయించబడిన ధాన్యాన్ని త్వరితగతిన దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్ ప్రకారమే తెల్లజొన్నలు తీసుకురావాలి

## రైతులకు భరోసా ఇచ్చి ఆందోళన విరమింప చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి



మార్కెట్ యార్డ్ లో రైతులతో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్: షెడ్యూల్ ప్రకారం కాకుండా రైతులు తెల్లజొన్నలు మార్కెట్ యార్డుకు తీసుకురావడంతో బుధవారం ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో కొంత గందరగోళ పరిస్థితి నెలకొంది. కొనుగోలు చేపట్టరేమో అన్న ఆందోళనతో పలువురు రైతులు ముందుగానే తమ ధాన్యాన్ని మార్కెట్ యార్డుకు తీసుకువచ్చారు. అయితే అధికారులు షెడ్యూల్ ప్రకారమే కొనుగోలు నిర్వహిస్తామని స్పష్టం చేయడంతో రైతులు ఆందోళనకు దిగారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి వెంటనే మార్కెట్ యార్డుకు చేరుకుని రైతులతో మాట్లాడారు. ప్రతి రైతు పండించిన పంటను ప్రభుత్వం కచ్చితంగా కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. తాను కూడా రైతు బిడ్డనేనని, రైతుల కష్టాలు తమకు బాగా తెలుసని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు కుటుంబాల నుంచే వచ్చిన నాయకులని, అందుకే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈరోజు మార్కెట్ యార్డుకు వచ్చిన రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, ఇకపై మాత్రం రైతులు తప్పనిసరిగా షెడ్యూల్ ప్రకారమే ధాన్యం తీసుకురావాలని సూచించారు. షెడ్యూల్ను పాటిస్తే ఒక్కరోజులోనే ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు, రైతు నాయకులు తదితరులు ఉన్నారు.

# లాడ్జిల నిర్వాహకులు అప్రమత్తంగా వ్యవహరించాలి

**అనుమానాస్పద వ్యక్తుల సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందించాలి**

**లాడ్జిలలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అవకాశం ఇవ్వొద్దు**

**లాడ్జిల నిర్వాహకులు, యజమానులచే సమావేశం.**

**ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న ఆదిలాబాద్ డిఎస్పి జీవన్ రెడ్డి



సమావేశానికి హాజరైన లాడ్జ్ నిర్వాహకులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు పట్టణంలోని లాడ్జిల యజమానులు, నిర్వాహకులతో వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ లాడ్జిలకు వచ్చే ప్రతి వ్యక్తి ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్లు తప్పనిసరిగా సరిచూసుకొని, నమోదు చేసుకోవాలని సూచించారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వారికి గది ఇచ్చే ముందు వారు వచ్చిన ఉద్దేశ్యాన్ని తెలుసుకోవాలని తెలిపారు. గంజాయి విక్రయాలు, చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వ్యక్తులు, పాత మొబైల్ ఫోన్లు సేకరించే నేరస్తులకు లాడ్జిలలో గదులు ఇవ్వవద్దని హెచ్చరించారు. ప్రతి నిర్వాహకుడు సామాజిక బాధ్యతతో వ్యవహరించి, లాడ్జిలలో ఎలాంటి నేర కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షణ చేయాలని సూచించారు. లాడ్జిలలో బస చేసిన వారి వివరాలను ప్రతి వారం సంబంధిత పోలీస్ స్టేషన్లకు అందజేయాలని తెలిపారు. అదేవిధంగా లాడ్జిలకు వచ్చే వారి ఫోటో గుర్తింపు పత్రాలను తీసుకొని భద్రపరచుకోవడం ఉత్తమమని సూచించారు. ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా లేదా అనుమానాస్పద సంఘటనలు ఎదురైనా వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్టు సమాచారం అందిన ఎడల వెంటనే ఆ లాడ్జిలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగిన ఆ లాడ్జిల యజమానులపై నిర్వాహకులపై కేసులు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, కె ఫణిదర్, ఎస్సైలు సంజయ్, రాజశేఖర్ రెడ్డి మరియు లాడ్జిల యజమానులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో నిల్వలు లేకుండా చర్యలు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**ధాన్యం తరలింపును వేగవంతం చేయాలి**


నిర్మల్ జిల్లా మే 13 అమృత్ తెలంగాణ మొక్కజొన్న, వరి ధాన్యం తరలింపు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్పీ జానకి షర్మిలతో కలిసి ఆయన ధాన్యం గోదాములకు తరలింపు ప్రక్రియపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం తరలింపు ప్రక్రియను వేగవంతశీ చేయాలనీ ఆదేశించారు. ఇప్పటికే టోల్ ప్లాజాలు, చెక్‌పోస్టుల వద్ద ఖాళీ లారీలను గుర్తించి ధాన్యం తరలింపునకు వినియోగిస్తున్నామని తెలిపారు. అవసరానికి అనుగుణంగా మరిన్ని లారీలు సమకూర్చుకోవాలని సూచించారు. లారీలు సమకూర్చే ప్రాంతాలు, అన్‌లోడింగ్ కేంద్రాల వద్ద రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ తదితర శాఖల సిబ్బందిని షిఫ్ట్‌ల వారీగా నియమించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ ధాన్యం సంచులు నిల్వ ఉండకూడదని స్పష్టం చేశారు. అవసరమైతే స్థానిక కూలీలను హమాలీలుగా నియమించుకోవాలని తెలిపారు. 25 నుంచి 30 కిలోమీటర్ల పరిధిలో అన్‌లోడింగ్ పాయింట్లు ఉన్న కేంద్రాల నుంచి ట్రాక్టర్ల ద్వారా ధాన్యం రవాణా చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ గోదాములతో పాటు ప్రైవేట్ గోదాములు, రైతు వేదికలు తదితర ప్రాంతాల్లో కూడా ధాన్యం నిల్వ చేసేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. రైతుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, వరి, మొక్కజొన్న ధాన్యం తరలింపు ప్రక్రియ సాఫీగా పూర్తయ్యేందుకు పోలీస్ శాఖ నుంచి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. చెక్‌పోస్టులు, టోల్‌ప్లాజాలు, ఇతర తనిఖీ కేంద్రాల్లో తగిన పోలీసు సిబ్బందిని నియమిస్తామని చెప్పారు. రైతుల నుంచి ఎవరైనా అక్రమంగా డబ్బులు వసూలు చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఏఎస్పీ సాయికిరణ్, భైంసా సబ్‌కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డీఎస్పీ శ్రీనివాస్, పౌర సరఫరాల అధికారులు, మేనేజర్లు రాజేందర్, సుధాకర్, డీఎం మార్క్‌ఫెడ్ మహేష్, డీఆర్‌డీఓ విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం తరలింపు వేగం చేయాలని అధికారులతో సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్

# బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్ర డీజీపీ సి.వి.ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్

**హాజరైన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణ, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు, గోవుల అక్రమ రవాణా నివారణ చర్యలపై రాష్ట్ర డీజీపీ సి.వి.ఆనంద్ జిల్లా ఎస్పీలు, సిపిలు,ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర డీజీపీ బక్రీద్ పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా అన్ని ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగించాలని సూచించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. సరిహద్దు ప్రాంతాలు, ప్రధాన రహదారులు మరియు అనుమానాస్పద ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు ముందుకు రావాలి

**పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేయండి ల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



సమావేశంలో మాట్లాడుతున్న నిర్మల్ జిల్లా కలెక్టర్



సమావేశం హాజరైన అధికారులు

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ ప్రభుత్వ విద్యా సంస్థల బలోపేతానికి గ్రామ, పట్టణ ప్రజాప్రతినిధులు చురుకైన పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'విద్యా వారోత్సవాల' అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సర్పంచ్‌లు, కౌన్సిలర్‌లు, విద్యాశాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రజాప్రతినిధుల సమిష్టి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి గ్రామం, వార్డులోని పాఠశాలలను తరచూ సందర్శిస్తూ మౌలిక సదుపాయాలు, బోధన ప్రమాణాలు, విద్యార్థుల హాజరు వంటి అంశాలను పర్యవేక్షించాలని సూచించారు. పాఠశాలల్లో అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజాప్రతినిధులు విద్యార్థులతో కలిసి భోజనం చేయడం ద్వారా ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామాల్లో బడి మానేసిన పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. బాల్య వివాహాల వంటి సామాజిక రుగ్మతలు విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తాయని, అలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఇటీవల వెలువడిన పదో తరగతి ఫలితాల్లో జిల్లా పురోగతి సాధించడం సంతోషకరమని పేర్కొంటూ, భవిష్యత్తులో నిర్మల్ జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు అందరూ సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ జ్ఞాపికలు అందజేశారు. అనంతరం జిల్లా అధికారులు కలెక్టర్ భవేశ్ మిశ్రాను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, సీపీఓ జీవరత్నం, వివిధ మండలాల ఎంఈఓలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్‌లు, విద్యాశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టౌర్నమెంటు ట్రోఫీలను అందజేసిన గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్




అమృత తెలంగాణ ఇచ్చోడ న్యూస్ తుల శ్రీనివాస్ వెల్ఫర్ సొసైటి ఆధ్వర్యంలో నిర్వహించిన సోనాల ప్రీమియర్ లీగ్ మెగా క్రికెట్ టౌర్నమెంటు ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన మొదటి బహుమతి == టీమ్ కు రూ. 30,000/- మరియు రెండవ స్థానంలో నిలిచిన +ు టీమ్ కు రూ. 20,000/- బహుమతి మరియు మూడవ స్థానంలో నిలిచిన ఱజ టీమ్ కు రూ. 10,000/- బహుమతితో పాటు ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. క్రీడల్లో యువకులకు కావాల్సిన సహకారం అందిస్తానని అన్నారు. కార్యక్రమంలో మాజీఎంపీపీ తుల శ్రీనివాస్,వెల్ఫర్ సొసైటీ అధ్యక్షులు అభిలాశ్, సర్పంచ్ సుధీర్ తదితరులు ఉన్నారు

# రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి: జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**జొన్నల కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు.**

**బుధవారం తాంసి మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.**



రైతులతో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఈ సందర్భంగా జొన్నలు కొనుగోలు చేసిన తరలింపుకు లారీలు లేకపోవడంతో ఆలస్యమవుతుందని అధికారులు కలెక్టర్ కు తెలియజేశారు. ట్రాన్స్ పోర్ట్ అధికారులతో మాట్లాడి మార్కెట్ నుంచి 24 గంటల్లో కొనుగోలు చేసిన జొన్నలను గోదాంలకు తరలించాలని ఆదేశించారు. అనంతరం రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎకరానికి 15 కింటాళ్లు కొనుగోలు చేయడంతో మిగతా పంట ఏలా అమ్ముకోవాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పరిమితి ఎకరానికి 15 కింటాళ్లు పెంచాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకేళ్తానని కలెక్టర్ తెలియజేశారు.రైతులు గ్రామాలవారీగా మాత్రమే షెడ్యూల్ ప్రకారం పంట కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జొన్న పంట దిగుబడి ఎక్కువ రావడంతో జిల్లావ్యాప్తంగా గత ఏడాది కంటే ఎక్కువ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాల మొత్తం 23 కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తున్నట్లు వివరించారు. కొనుగోలు చేసిన పంటను తరలించేందుకు ప్రతి కొనుగోలు కేంద్రంలో పిన్ పాయింట్ అధికారిని నియమించినట్లు తెలిపారు. రైతులు పండించిన జొన్న పంటను పూర్తిగా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చెందవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చిత్రు,మార్క్ ఫేడ్ డీఎం మహేశ్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి, ఏ డి ఏ శ్రీనివాస్, ఎంబీఐ శ్రీనివాస్, కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ శ్రీనివాస్, ఎంపీడీవో మోహన్ రెడ్డి, తహసిల్దార్ లక్ష్మి,ఏవో రవీందర్ వివిధ శాఖల అధికారులు,సిబ్బంది ఉన్నారు.. జొన్నల కొనుగోలలో రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. బుధవారం తాంసి మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.జొన్నల కొనుగోలు వివరాలను అడిగి తెలుసుకున్నారు.జొన్నలు కొనుగోలు చేసిన తరలింపుకు లారీలు లేకపోవడంతో ఆలస్యమవుతుందని అధికారులు తెలియజేశారు. వెంటనే ట్రాన్స్ పోర్ట్ అధికారులతో మాట్లాడి మార్కెట్ నుంచి 24 గంటల్లో కొనుగోలు చేసిన జొన్నలను గోదాంలకు తరలించాలని ఆదేశించారు.అనంతరం రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఎకరానికి 10 కింటాళ్లు కొనుగోలు చేయడంతో మిగతా పంట ఏలా అమ్ముకోవాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పరిమితి ఎకరానికి 15 కింటాళ్లు పెంచాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకేళ్తానని కలెక్టర్ తెలియజేశారు.రైతులు గ్రామాలవారీగా మాత్రమే షెడ్యూల్ ప్రకారం పంట కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జొన్న పంట దిగుబడి ఎక్కువ రావడంతో జిల్లావ్యాప్తంగా గత ఏడాది కంటే ఎక్కువ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాల మొత్తం 23 కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తున్నట్లు వివరించారు. కొనుగోలు చేసిన పంటను తరలించేందుకు ప్రతి కొనుగోలు కేంద్రంలో పిన్ పాయింట్ అధికారిని నియమించినట్లు తెలిపారు. రైతులు పండించిన జొన్న పంటను పూర్తిగా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చెందవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చిత్రు,మార్క్ ఫేడ్ డీఎం మహేశ్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి, ఏ డి ఏ శ్రీనివాస్, ఎంబీఐ శ్రీనివాస్, కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ శ్రీనివాస్, ఎంపీడీవో మోహన్ రెడ్డి, తహసిల్దార్ లక్ష్మి,ఏవో రవీందర్ వివిధ శాఖల అధికారులు,సిబ్బంది ఉన్నారు.

# బదిలీపై వెళ్తున్న సీనియర్ సివిల్ కోర్ట్ జడ్జి నాగేశ్వరరావు గారిని సన్మానించిన బార్ అసోసియేషన్

మెట్టుపల్లి అమృత తెలంగాణ మే 13: బదిలీపై వెళ్తున్న సీనియర్ సివిల్ కోర్టు జడ్జి శ్రీ నాగేశ్వర్ రావు కు జ్ఞాపికను అందజేస్తున్న మెట్పల్లి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పుప్పాల లింబాద్రి మగ్గిడి వెంకట నరసయ్య వడ్డేపల్లి శ్రీనివాస్ కొమరం శ్రీనివాస్ మరియు పబ్లిక్ ప్రాసి క్యూటర్లు ఆనంద్ గౌడ్ ఏజిపి హఫీజ్ సీనియర్ న్యాయవాదులు జిల్లా వెంకటేశ్వర్లు వెంకటస్వామి ఓజ్జల శ్రీనివాస్ స్రవంతి స్వప్న మానస బోడ లక్ష్మణ్ తులా రాజేందర్ తలారి రాజశేఖర్ బిగుల్ల శంకర్ మగ్గిడి నరసయ్య సత్యం పలువురు సీనియర్ జూనియర్ న్యాయవాదులు కూడా సీనియర్ సివిల్ కోర్టు జడ్జి శ్రీ నాగేశ్వర్ రావును ఘనంగా సన్మానించినారు ఈ




కార్యక్రమంలో పలువురు సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com